తన కూతురు వివాహానికి హాజరు కావాలని కోరుతూ దక్షిణ మధ్యరైల్వే బోర్డు సభ్యుడు అక్కూర్ నర్సారెడ్డి బుధవారం హైదరాబాద్‌లో కేటీఆర్‌కు ఆహ్వాన పత్రికను ఎంపీ సురేశ్‌రెడ్డితోకలిసి అందించారు. ఈనెల 17న ఆర్మూర్‌లోని వెంకటేశ్వర గార్డెన్‌లో వివాహం నిర్వహించనున్నట్లు తెలిపారు.

– మోర్తాడ్, నవంబర్ 6

వినియోగదారుల హక్కులపై జాతీయ సదస్సు

- **18, 19వ తేదీల్లో నిజామాబాద్‌లో నిర్వహణ**
- **సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చక్రపాణి వెల్లడి**

నెక్కొండ, నవంబర్ 6 : భారత వినియోగదారుల సంఘాల సమాఖ్య (సీసీఐ) ఆధ్వర్యంలో ఈ నెల 18, 19వ తేదీల్లో నిజామాబాద్‌లో జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు సీసీఐ జాతీయ ప్రధానకార్యదర్శి సాంబరాజు చక్రపాణి తెలిపారు. వరంగల్ జిల్లా నెక్కొండలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గత అక్టోబర్ 14 నుంచి ప్రారంభమైన ఈట్ రైట్ ఫుడ్ అనే అంశంపై మూడు నెలలపాటు నిర్వహిస్తున్న సర్వే, ప్రజలను చైతన్యపర్చే కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్‌లో రెండు రోజులపాటు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఓటరు అవగాహన ప్రచార అవార్డులకు నామినేషన్ల ఆహ్వానం

కంఠేశ్వర్, నవంబర్ 6: ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం నాలుగు విభాగాల్లో మీడియా అవార్డులను అందజేయనున్నట్లు తెలిపారు. అవార్డులను 25 జనవరి 2025న ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో అందజేస్తారని పేర్కొన్నారు. తమ దరఖాస్తులను రాజేశ్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక రోడ్, న్యూఢిల్లీ 110001 చిరునామాకు పంపాలని సూచించారు. ఈ మెయిల్ ద్వారా media-division@eci.gov.in కు డిసెంబర్ 10వ తేదీలోపు పంపించాలని తెలిపారు.

రుద్రూర్ పీహెచ్‌సీలో మందుల కొరత

- **కుక్కకాటుకు మందులు లేకపోవడంతో మహిళను వాపస్ పంపిన సిబ్బంది**

రుద్రూర్, నవంబర్ 6 : మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో కుక్కకాటుతోపాటు ఇతర మందుల కొరత ఉన్నదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉన్నదని, ప్రజలపై దాడి చేస్తున్నాయని.. ఆరోగ్యకేంద్రంలో కుక్కకాటుకు మందు లేకుంటే ఎలా వైద్యచికిత్స చేస్తారని ప్రశ్నిస్తున్నారు. గ్రామానికి చెందిన ఓ మహిళకు మంగళవారం కుక్క కరవడంతో బుధవారం రుద్రూర్ పీహెచ్‌సీ కేంద్రానికి వెళ్లింది. కుక్కకాటుకు మందులు లేవని, వేరే ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని వైద్యసిబ్బంది వాపస్ పంపిచారని బాధిత మహిళ పేర్కొన్నది. మందుల కొరతతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు మందుల కొరత లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

- **కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు**

నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 6 : రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా సామాజిక, ఆర్థిక కుటుంబ సమగ్ర సర్వేను ఎన్యుమరేటర్లు బుధవారం చేపట్టారు. సర్వే పూర్తి చేసిన ఇండ్లకు స్టిక్కర్లను అతికించారు. పలు గ్రామాల్లో చేపట్టిన సర్వేను తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత అధికారులు పరిశీలించి, పలు సూచనలు చేశారు. ధర్పల్లి మండలంలోని సీతాయిపేట్‌లో చేపట్టిన సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సర్వే నిర్వహణలో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మూడుసార్లు శిక్షణ ఇవ్వడంతో సందేహాలు ఏమీ లేవని ఎంపీడీవో బాలకృష్ణ, తహసీల్దార్ మాలతి కలెక్టర్‌కు చెప్పారు. అనంతరం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోళ్ల వివరాలను వెంటనే ఆన్‌లైన్ చేయాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లాకేంద్రంలోని పలు

సీతాయిపేట్‌లో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

డివిజన్లలో సర్వేను మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ పరిశీలించి సూచనలు చేశారు. జిల్లాకేంద్రంలోని వర్ని మండలంలోని పలు గ్రామాల్లో సర్వేను స్పెషల్ ఆఫీసర్, ఏపీడీ రవీందర్ పరిశీలించారు. చందూర్‌లో చేపట్టిన సర్వేతోపాటు నర్సరీ, గోశాల, పలు అభివృద్ధి పనులను జడ్పీసీఈవో ఉష పరిశీలించారు. అనంతరం వర్ని మండలం వడ్డేపల్లిలో సర్వేతోపాటు కోటయ్య క్యాంపులో ఎస్టీ ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా..

- **బాధ్యతల స్వీకరణలో డీఈవో అశోక్**

కంఠేశ్వర్, నవంబర్ 6 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషిచేస్తానని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో డీఈవోగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అశోక్‌కు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. గతంలో తాను నిజామాబాద్‌లోని డైట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా పనిచేసినట్లు గుర్తుచేసుకున్నారు.

ఏఎంవో నియామక ఉత్తర్వులు రద్దు

ఇటీవల బదిలీపై వెళ్లిన డీఈవో దుర్గాప్రసాద్ ఆగమేఘాలపై జారీ చేసిన అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నియామక ఉత్తర్వులను డీఈవో అశోక్ బుధవారం రద్దుచేశారు. నిబంధనలు పాటించకుండా గత డీఈవో సంతకాలు చేసిన డిప్యుటేషన్లపై

బాధ్యతలు స్వీకరిస్తున్న డీఈవో అశోక్

పూర్తిస్థాయిలో ఆరా తీసి, అన్నింటిని రద్దుచేస్తామని చెప్పినట్లు సమాచారం. అంతకుముందు టీపీటీఎఫ్, టీపీడీఎఫ్ ప్రతినిధులు అధ్యక్షుడు వెంగళ సురేశ్ ఆధ్వర్యంలో డీఈవోకు వినతిపత్రం అందజేశారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా నియమాకం చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు.

మోస్రా ఉన్నత పాఠశాల తనిఖీ

మోస్రా (చందూర్), నవంబర్ 6 : మోస్రా మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో అశోక్ బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థుల చదువుతీరును అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో నాగనాథ్, సీతయ్య, హెచ్‌ఎం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గోశాలలో సేవ, వనభోజనాలు

మోస్రా (చందూర్), నవంబర్ 6 : మండలకేంద్రంలోని శివాలయం వద్ద ఉన్న గోశాలలో గ్రామానికి చెందిన పలువురు మహిళలు బుధవారం గోసేవ చేశారు. గో పేడతో 1600 పిడకలు చేశారు. గోవులను కడిగి, పరిసరాలను శుభ్రం చేశారు.గోశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం వన భోజనాలు చేశారు. వారానికి ఒకరోజు గోశాలలో సేవ చేస్తామని మహిళలు ముందుకురావడంపై గోశాల స్థాపకుడు వరప్రసాద్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు వారిని అభినందించారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

వేల్పూర్, నవంబర్ 6: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనే జట్లను మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో బుధవారం ఎంపిక చేశారు. అండర్-14లో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో సరస్వతీ విద్యామందిర్(భీమ్‌గల్), ద్వితీయ స్థానంలో విజయ పబ్లిక్ స్కూల్ (ఆర్మూర్) నిలిచాయి. బాలికల విభాగంలో మొదటి స్థానంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (గాంధారి), ద్వితీయ స్థానంలో ఇందూరు హైస్కూల్ జట్టు నిలిచాయి. ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలకు హాజరైన క్రీడాకారులకు స్థానిక మాజీ సర్పంచ్ తీగెల రాధా మోహన్ భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. గెలుపొందిన జట్లకు రాష్ట్ర స్థాయి క్రీడాకారుడు గుగ్గిల అశోక్ మెడల్స్ అందజేశారు.

ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

కంఠేశ్వర్, నవంబర్ 6 : 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష ఫీజును ఈనెల 26వ తేదీ వరకు చెల్లించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 100 అపరాధ రుసుముతో డిసెంబర్ 27 వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. వొకేషనల్ విద్యార్థులు రూ.750, ఆర్ట్స్ కోర్సుల వారు రూ.520, సైన్స్ విద్యార్థులు రూ.750 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సప్లిమెంటరీ విద్యార్థులు అదనంగా రూ. 520, మొదటి సంవత్సరం ప్రాక్టికల్ ఫెయిలైన వారు అదనంగా రూ.250 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థులు

జక్రాన్‌పల్లి/ కంఠేశ్వర్, నవంబర్ 6 : రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ అండర్-19 పోటీలకు మండలంలోని తొర్లికొండ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు శ్రావ్య, అఖిల్ ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ గంగామోహన్ తెలిపారు. ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈనెల ఒకటో తేదీన ఆర్మూర్, సుద్దపల్లి గురుకుల పాఠశాలల్లో నిర్వహించిన పోటీలో ప్రతిభ చూపినట్లు తెలిపారు. విద్యార్థులను హెచ్‌ఎం, ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు బుధవారం అభినందించారు.

శ్రావ్య, అఖిల్

పోలీసు సిబ్బందికి వైద్య పరీక్షలు

వినాయక్‌నగర్, నవంబర్ 6 : జిల్లాకేంద్రంలో కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బందికి బుధవారం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. సిబ్బందితోపాటు వారి కుటుంబీకులు సుమారు 370 మందికి బీపీ, షుగర్, ఈసీజీతో పాటు కంటి పరీక్షలు నిర్వహించారు. విధి నిర్వహణలో ఒత్తిడికి గురవుతున్న సిబ్బంది ఆరోగ్యంపై జాగ్రతలు తీసుకొవాలని అదనపు డీసీపీ కోటేశ్వరరావు సూచించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఏసీపీలు రాజావెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, శ్రీనివాస్‌రావు,డాక్టర్లు సరళ, దేవాగౌడ్, సందీప్‌రావు, ప్రశాంత్, కౌశిక్, రామకోటేశ్వర రావు, సుష్మ నాగసూరి, అజయ్‌కుమార్, సాంబశివరావు, వెంకట్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌సాగర్‌లో యువకుడి మృతదేహం లభ్యం

వినాయక్‌నగర్, నవంబర్ 6 : నగర శివారులోని నెహ్రూనగర్ పరిధిలో ఉన్న అశోక్‌సాగర్‌లో బుధవారం ఓ యువకుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి ఆరో టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని చెరువులో నుంచి బయటికి తీయించారు. నగరంలోని ఆటోనగర్‌కు చెందిన సయ్యద్ హబీబ్ అజార్ (32) మృతదేహంగా విచారణల తేలినట్లు సమాచారం. మృతిపై మృతుడి కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సైబర్‌మోసాలతో అప్రమత్తంగా ఉండాలి

ధర్పల్లి/ జక్రాన్‌పల్లి/ వినాయక్‌నగర్, నవంబర్ 6 : సైబర్‌మోసాలతో అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై దుర్గాప్రసాద్ సూచించారు. ధర్పల్లి మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విలువలతో కూడిన విద్యా విభాగం నిర్వాహకులు ఎ.సరళ, జి.నిహారిక ఆధ్వర్యంలో సైబర్‌మోసాలపై బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని అర్గుల్ గ్రామంలో ఉన్న జడ్పీహెచ్‌ఎస్‌లో ఏఎస్సై సుశీల్‌కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ వసంత, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సైబర్‌జాగృత దివస్‌లో భాగంగా జిల్లాకేంద్రంలో అదనపు డీసీపీ కోటేశ్వర్‌రావు, ఏసీపీ వైవీ రావు ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఏసీపీ రాజావెంకట్ రెడ్డి, ఎస్‌బీఐ శ్రీశైలం, సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.

రౌడీషీటర్‌పై పోక్సో కేసు నమోదు

సిరికొండ, నవంబర్ 6 : మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన రౌడీషీటర్ అశోక్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాం తెలిపారు. తాటిపల్లి గ్రామానికి చెందిన ఓ బాలిక మేకలు మేపడానికి బుధవారం తన పొలంలోకి వెళ్లగా.. అశోక్ ఆ బాలికను చూసి అసభ్యకరంగా సైగలు చేయడంతో ఆ యువతి అక్కడి నుంచి ఏడ్చుకుంటూ ఇంటికి వెళ్లింది. ఈ విషయాన్ని తన తల్లికి చెప్పగా.. ఆమె సిరికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అశోక్‌పై పోక్సో కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

సంక్షిప్తంగా..

- **భక్తిశ్రద్ధలతో గణపతి హోమం** - సుభాష్‌నగర్, నవంబర్ 6 : జిల్లా కేంద్రంలోని శ్రీ మహాగణపతి ఆలయంలో లక్ష్మీగణపతి హోమం, అన్నకూటమి కార్యక్రమాన్ని అర్చకులు వేలేటి పశుపతి శర్మ, రఘు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. లోకకల్యాణం కోసం ప్రతి యేటా కార్తీక శుద్ధ పంచమి రోజు హోమం నిర్వహిస్తామని సార్వజనిక్ గణేశ్ మండలి అధ్యక్షుడు బంటు గణేశ్ తెలిపారు.
- **అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా** - పొతంగల్, నవంబర్ 6 : ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను మంగళవారం అర్ధరాత్రి పట్టుకున్నట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. సుంకిని వద్ద ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.
- **సంగీత నృత్య వార్షిక పరీక్షా ఫలితాలు విడుదల** - సుభాష్‌నగర్, నవంబర్ 6 : జిల్లాకేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతీ ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో వార్షిక పరీక్షల ఫలితాలను టీయూ రిజిస్ట్రార్ యాదగిరి బుధవారం విడుదల చేశారని ప్రిన్సిపాల్ రవీందర్‌రాజు తెలిపారు. వీణ, కర్ణాటక, హిందూస్తానీ గాత్రం, కూచిపూడి విభాగాల్లో నాలుగేండ్ల డిప్లొమా కోర్సుల్లో 35 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.
- **ఎంఎడ్ మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షల టైంటేబుల్ విడుదల** - డిచ్‌పల్లి, నవంబర్ 6 : టీయూ పరిధిలోని ఎంఎడ్ మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షల టైంటేబుల్‌ను పరీక్షల నియంత్రణాధికారిణి ఆచార్య అరుణ బుధవారం విడుదల చేశారు. ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.
- **పొద్దు తిరుగుడు విత్తనాల పంపిణీ** - పొతంగల్, నవంబర్ 6 : మండలంలోని హెగ్డోలి రైతువేదికలో జాతీయ ఆహార భద్రత పథకం కింద పొద్దు తిరుగుడు విత్తనాలను డిస్ట్రిక్ కన్సల్టెంట్ ఆఫీసర్ నజీముద్దీన్ స్థానిక నాయకులతో కలిసి రైతులకు బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పుప్పాల శంకర్, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రావు, ఏఈవోలు శంకర్, సుప్రియ, రైతులు పాల్గొన్నారు.
- **పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు** - జక్రాన్‌పల్లి, నవంబర్ 6 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌కు ప్రహరీ నిర్మాణానికి ఎంపీ ధర్మపురి అర్వింద్ కోటా నుంచి రూ. 4.90 లక్షలు మంజూరైనట్లు బీజేపీ నాయకులు తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం లింగన్నకు బుధవారం ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు.
- **వలంటీర్లకు అభినందన** - డిచ్‌పల్లి, నవంబర్ 6 : హర్యానా రాష్ట్రంలోని రివరి జిల్లా మీరార్యారులో నిర్వహించిన జాతీయ సమగ్రత శిబిరంలో పాల్గొని, తిరిగి వచ్చిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అనిల్, శ్రావణ్, శ్రీహర్షిణి, రాజేశ్వరి, హీరామణిని టీయూ వీసీ ఆచార్య యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరి బుధవారం అభినందించారు. 16 రాష్ట్రాల నుంచి 200 మంది వలంటీర్లు పాల్గొనగా.. తెలంగాణ వర్సిటీ అనుబంధ కళాశాల విద్యార్థులు నాలుగు పతకాలు సాధించడం గొప్ప విషయమని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త రవీందర్‌రెడ్డి తెలిపారు.
- **టీయూలో సెమినార్** - డిచ్‌పల్లి, నవంబర్ 6 : టీయూలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టాటిస్టిక్స్, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో అప్‌లోడ్ స్టాటిస్టిక్స్ అంశంపై బుధవారం సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వీసీ యాదగిరిరావు హాజరై స్టాటిస్టిక్స్ అనుకరణ ప్రాముఖ్యతపై వివరించారు. గణిత శాస్త్ర కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ పురుషోత్తం, రాజేశ్వర్, నర్సింలు, సందీప్, వివిధ కళాశాలల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల తనిఖీ

ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మోర్తాడ్/మాక్లూర్/బాల్కొండ, నవంబర్ 6: మాక్లూర్ పీఏసీఎస్ పరిధిలోని మాదాపూర్, కల్లెడ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఆయన వెంట డీసీవో శ్రీనివాస్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ బూరోల్ల అశోక్, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శేఖర్, సొసైటీ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, క్లస్టర్ ఆఫీసర్ స్వప్న, పీఏసీ సెంటర్ల ఇన్‌చార్జి సిబ్బంది పాల్గొన్నారు. మోర్తాడ్ మండలంలోని దోన్‌పాల్, వడ్యాట్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ కల్లెం అశోక్ ప్రారంభించారు. బాల్కొండ మండలంలోని బోదేపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పీవో) చైర్మన్ నాగులపల్లి రాజేశ్వర్, ఏవో లావణ్య ప్రారంభించారు.

విద్యార్థుల పురోగతిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

- **వ్యక్తిత్వ వికాస నిపుణుడు, సినీ నటుడు ప్రదీప్**

బోధన్, నవంబర్ 6: విద్యార్థుల పురోగతిలో వారి తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని వ్యక్తిత్వ వికాస నిపుణుడు, సినీ నటుడు కేవీ ప్రదీప్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి హైస్కూల్‌లో 'ఏ మెమరేబుల్ డే విత్ పేరెంట్స్' పేరిట నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు, విద్యార్థులు కలిసి ఒక కార్యక్రమంలో పాల్గొనేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. తబలా నేషనల్ ఇన్‌స్ట్రుమెంట్ విభాగంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నెమ్లి అమిత్ రాజ్ అనే విద్యార్థిని బోధన్ సీఐ వెంకటరమణతో కలిసి సినీ నటుడు ప్రదీప్ సన్మానించి, జ్ఞాపికను అందించారు. నృత్య ప్రదర్శనలో అవార్డు పొందిన సహస్ర అనే విద్యార్థినిని సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ విజయసాయి హైస్కూల్ ప్రిన్సిపాల్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో ప్రతిభ చాటిన సహస్రను బోధన్ సీఐ వెంకటనారాయణతో కలిసి సన్మానిస్తున్న సినీ నటుడు ప్రదీప్

సమస్యల పరిష్కారానికి కృషి

- **ట్రస్మా జిల్లా నూతన అధ్యక్షుడు కొడాలి కిశోర్**

బోధన్, నవంబర్ 6: జిల్లాలోని బడ్జెట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా నూతన అధ్యక్షుడు కొడాలి కిశోర్ అన్నారు. ఇటీవల అధ్యక్షుడిగా ఎన్నికైన బోధన్‌లోని ఇందూర్ హైస్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిశోర్ ట్రస్మా నాయకులతో కలిసి బుధవారం పట్టణంలోని ఇందూర్ బీఈడీ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కార్యవర్గ సమావేశం, ప్రమాణస్వీకారం ఈ నెల 8న నిజామాబాద్‌లోని వంశీ ఇంటర్నేషనల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. బోధన్ డివిజన్ నుంచి తాను జిల్లా అధ్యక్షుడిగా, మ్యాట్రిక్స్ స్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణ జిల్లా కోశాధికారిగా ఎన్నికకావడం సంతోషకరమన్నారు. తక్కువ ఫీజుతో, నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలలు సమస్యలతో సతమతమవుతున్నాయని అన్నారు. వీటిని ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కొడాలి కిశోర్‌ను ప్రెస్‌క్లబ్ ప్రతినిధులతో పాటు పలువురు సన్మానించారు. సమావేశంలో ట్రస్మా మాజీ జిల్లా కోశాధికారి, ప్రస్తుత సలహాదారుడు సిరిగిరి దిగంబర్‌రావు, ప్రస్తుత జిల్లా కోశాధికారి ఆర్.సత్యనారాయణ, ట్రస్మా బోధన్ డివిజన్ అధ్యక్షుడు మిద్దెల రాజు, బోధన్ శాఖ అధ్యక్షుడు ముస్త్యాల హరి కృష్ణ, కార్యదర్శి మంతె సురేశ్, ముఖ్య సలహాదారుడు యార్లగడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ట్రస్మా జిల్లా నూతన అధ్యక్షుడు కొడాలి కిశోర్

రెంజల్ మండలంలోని పేపర్‌మిల్ సమీపంలో నవీపేట- కందకుర్తి ప్రధాన రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం రాసులు ప్రమాదకరంగా మారాయి. గత వారం రోడ్డు మధ్యలో ధాన్యం ఆరబెట్టి అంచున బండలు పెట్టి వదిలేశారు. ప్రమాదాలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

– రెంజల్, నవంబర్6

PUBLIC NOTICE

This is to inform the general public that, effective from 01-05-2024, Mr. Gandra Anjith Rao, S/o. Gandra Ramarao, aged 46 years, R/o.H.No.6-64, Nizamabad Mandal, Gopanpalle, 503003 and Mr. Bollapally Santosh Goud, S/o. Bollapally Raja Goud, aged 34 years, R/o.1-56, Lakkampalle, Nizamabad, 503212 are no longer associated with the company by name Gandra projects Private Limited, Plot No.63, 1st Floor, Nagarjunahills Road No.1, Banjara Hills, Hyderabad, Telangana 500034, in any capacity. Their designations as authorising officers and any other positions have been completely revoked and terminated respectively. Further, both individuals have been removed from all official roles within the company, and they are no longer authorized to represent or act on behalf of the company. Any registrations, agreements, receipts or documents executed by the above said persons on behalf of the company after 01-05-2024 are null and void, and the company Gandra Projects Private Limited does not take any responsibility regarding the said documents.

It is further intimated to the general public that above said two persons by name Mr. Gandra Anjith Rao and Mr. Bollapally Santosh Goud were not empowered by company by name Gandra Projects Private Limited to enter into any agreements or deeds of conveyance with private individuals with respect to the properties. The said persons have been empowered to appear and make representations only before the Government/ public authorities from time to time.

Further, Mr. Miryala Vijay Kumar, S/o. Miryala Srinivas Rao, aged 41 years, R/o. H. No.2-126, Maddepalle, Navipet Mandal, Nizamabad, 5003245 has been appointed as the new Director of Gandra Projects Private Limited and is now the authorized representative of the company, effective from the same date i.e., 01-05-2024.

It is to further informed to the general public that all the legally transacted agreements, transactions, documents entered by Mr. Gandra Anjith Rao and Mr. Bollapally Santosh Goud on or before 30-04-2024 on behalf of the company by name Gandra projects Private Limited pertaining to any transactions on behalf of the company have been strictly complied to and the transactions have been successfully completed. Further there are no pending transactions as of 30-04-2024, as executed by Mr. Gandra Anjith Rao and Mr. Bollapally Santosh Goud on behalf of the company Gandra Projects Private Limited.

It is intimated to public at large to not to engage in transactions or any agreements with Mr. Gandra Anjith Rao and Mr. Bollapally Santosh Goud on behalf of company Gandra projects Private Limited. For any inquiries or further clarification, please contact the below office.

P. SATHWIK REDDY, ADVOCATE
Office: Road no. 10, Banjara Hills, H.no.8-2-/603/23/16/B, 3rd Floor, Hyderabad-500 034, Telangana
Cell : 95505 02314
E-Mail: office.legal.psr@gmail.com

చేప పిల్లల పంపిణీ

చేప పిల్లలను పంపిణీ చేస్తున్న అధికారులు

ఏర్గట్ల, నవంబర్6: మండల కేంద్రంతోపాటు తొర్తి, త